క్లుప్తంగా

విజయ డెయిరీ జనరల్ మేనేజర్‌కు సన్మానం



మేనేజర్ మల్లయ్యను సన్మానిస్తున్న రైతులు

కడ్తాల్: విజయ డెయిరీ జనరల్ మేనేజర్ మల్లయ్యను కడ్తాల్ పాలశీతలీకరణ కేంద్రం పరిధి పాడిరైతులు సోమవారం హైదరాబాద్ డెయిరీలో మర్యాద పూర్వకంగా కలిశారు. పాలసేకరణ ధరను లీటరుకు రూ.4 పెంచినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానం చేశారు. ఈ సందర్భంగా లీటరు పాలకు రావాల్సిన రూ.4 ఇన్సెంటివ్ గురించి, జనరల్ మేనేజర్ దృష్టికి రైతులు తీసుకురాగా.. స్పందించిన మేనేజర్ త్వరలో చెల్లించనున్నట్లు చెప్పడంతో రైతులు హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో డెయిరీ కడ్తాల్ సొసైటీ అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు రంగయ్య, బీచ్యానాయక్, కృష్ణయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, నర్సింహారెడ్డి, దశరథం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: సింగంపల్లి గ్రామానికి చెందిన ఈదమయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.20 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు హైదరాబాద్‌లో సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆయన నివాసంలో సహాయనిధి చెక్కు ఈదమయ్యకు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జీఎల్ఎన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, నాయకులు గణేశ్, వెంకటయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పండుగలు మత సామరస్యానికి ప్రతీక



ఖానాపూర్‌లో వరప్రసాద్‌రెడ్డిని సన్మానించిన ముస్లింలు

తలకొండపల్లి: పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఖానాపూర్‌లో ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వరప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలు వరప్రసాద్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కరీంమొద్దీన్, నసీరొద్దీన్, ఖయ్యూం, మహమూద్, ఖలీం, రషీద్, జమీల్, ఇమ్రాన్, ఖైరుద్దిన్, ఫౌండేషన్ సభ్యులు, రాఘవేందర్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, భరత్, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన



ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని బలిజగూడ గ్రామంలో రూ.5లక్షలు జిల్లా పరిషత్ నిధులతో నిర్మిస్తున్న బీసీ కమ్యూనిటీ భవన ప్రహరీ నిర్మాణ పనులకు సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దాసుగౌడ్, సర్పంచ్ వీరస్వామి గౌడ్, ఉపసర్పంచ్ సురేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ



దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

ఇబ్రహీంపట్నం రూరల్: కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి సోమవారం దరఖాస్తులు వెల్లువెత్తాయి. జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 90 ఫిర్యాదులు స్వీకరించారు. అందుకున్న అర్జీల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ ప్రమీల, అధికారులు పాల్గొన్నారు.

రోడ్డుకాదు.. డంపింగ్ యార్డు!

ఇబ్రహీంపట్నం చుట్టూ ఉన్న బైపాస్ రోడ్డు డంపింగ్ యార్డును తలపిస్తోంది. నగరానికి కృష్ణా జలాలను తరలించేందుకు వేసిన పైపులైన్ పొడవునా ఈ ప్రత్యేక రోడ్డు ఉండగా.. దాని వెన్నంటే ఇలా చెత్తాచెదారం పారబోస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఈ దారిలో ప్రయాణించాలంటే కంపు భరించాల్సిందేనంటూ స్థానికులు వాపోతున్నారు.

- నియోజకవర్గంలో వెదజల్లుతున్న దుర్వాసన
- పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం
- బైపాస్‌లో వంతెన నిర్మాణానికి డిమాండ్



ఇబ్రహీంపట్నం బైపాస్ రోడ్డులో చెత్తచెదారం

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రం విస్తరిస్తున్న నేపథ్యంలో సమస్యలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. నాడు పట్టణ శివార్ల నుంచి వేసిన బైపాస్ రోడ్డు.. నేడు పట్టణంలో కలిసిపోయింది. ఈ రోడ్డుకు ఇరువైపులా పలు కాలనీలు, ఇళ్లు, ఫంక్షన్‌హాల్స్ అనేకంగా వెలిశాయి. అయితే అందుకు తగినట్లుగా మున్సిపల్ సిబ్బంది.. పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేయడం లేదన్న విమర్శలు వస్తున్నారు. ప్లాస్టిక్, చికెన్, మటన్, హోటళ్లు, ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు వ్యర్థాలను ఈ రోడ్డు వెంట పారబోస్తుండడంతో డంప్ యార్డును తలపిస్తోంది. డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో మురుగు జలాలు కూడా ఈ దారిలో ప్రవహిస్తున్నాయి. ఈ వ్యర్థ పదార్థాల కోసం పందులు, కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. దోమల వృద్ధి అధికమవుతోంది. దీంతో పరిసరప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

అవార్డుల కోసం..

స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల ఎంపికకు ప్రత్యేక బృందం వస్తుందని ముందుగా తెలియగానే పట్టణంలోని రహదారులను శుభ్రంచేసి, ప్రధాన రోడ్లు, కూడళ్ల వద్ద చెత్త డబ్బాలను పెట్టి, ఉపయోగంలేని మరుగుదొడ్ల గోడలకు రంగులువేసి తీర్చిదిద్దుతున్నారు. సోదాకు వచ్చిన బృందానికి పట్టణంలో మెరుగ్గా ఉన్న ప్రాంతాలను మాత్రమే చూపెడుతూ.. అవార్డులు పొందే ప్రక్రియలో మున్సిపాలిటీ ముందు వరుసలో ఉండేందుకు అధికారులు ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నారని, అదే శ్రద్ధ పట్టణ శివారులోని కాలనీల రోడ్లు, బైపాస్‌పై చూపిస్తే బాగుంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు.

బ్రిడ్జి నిర్మించాలి..

నాగన్‌పల్లి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న మొగుళ్లవంపు కుంట నిండినప్పుడల్లా ఈ బైపాస్ రోడ్డులో నీరు నిలిచి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. మూడేళ్లుగా వర్షాలు కురుస్తుండటంతో ఈ కుంట నిండి నీరు రోడ్డుపై నిలుస్తోంది. ఇక్కడ వంతెన నిర్మిస్తే పాదచారులకు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఉండవని, అలాగే వ్యర్థాల పారబోత తగ్గుతుందని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

దుర్వాసన భరించలేం..



బైపాస్‌రోడ్డు వెంట వెళ్లాలంటే ముక్కుమూసుకోవాల్సిందే. ఈ రహదారంతా చెత్త చెదారమే. ఇది మున్సిపల్ అధికారులకు కనిపించడంలేదు. కనీసం వారం పది రోజులకు ఒక్కసారైనా ఈ రోడ్డును శుభ్రం చేయాలి. చెత్త, వ్యర్థ పదార్థాలు పారబోయకుండా చర్యలు తీసుకోవాలి.

– మహేశ్, బీజేపీ నాయకుడు, ఇబ్రహీంపట్నం

చర్యలు తీసుకుంటాం..



బైపాస్ రోడ్డు వెంట చెత్త, వ్యర్థ పదార్థాలు పారబోసే వారిని గుర్తిస్తాం. చర్యలు తీసుకుంటాం. ఇలా వ్యర్థాలు పడేస్తే ఈ దారిలో ప్రయాణించే వారు ఇబ్బంది పడతారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఇక్కడ చెత్త వేసే వారి గురించి సమాచారం ఇవ్వండి. తగిన చర్యలు తీసుకుంటాం. ఈ దారిని శుభ్రం చేయిస్తాం. పందుల నివారణకు చర్యలు చేపడతాం.

– ఎండీ యూసుఫ్, మున్సిపల్ కమిషనర్, ఇబ్రహీంపట్నం

నేడు బీమా యోజనపై అవగాహన సదస్సు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో మంగళవారం ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన, జీవనజ్యోతి బీమా యోజన పథకాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఫారూక్‌హుస్సేన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

ఆర్థికసాయం

కడ్తాల్: మండల పరిధిలోని రావిచేడ్ గ్రామానికి చెందిన వర్కాల సునీత అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందగా.. బాధిత కుటుంబాన్ని స్థానిక ఎంపీటీసీ గోపాల్ సోమవారం పరామర్శించి, రూ.3 వేలు ఆర్థిక సాయం చేశారు.

ఎమ్మెల్సీ పరామర్శ..

మండల కేంద్రానికి చెందిన 3వ వార్డు సభ్యుడు రాయికంటి భిక్షపతి తండ్రి నర్సింహ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందగా.. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

గీత కార్మికుని కుటుంబానికి..

ఆమనగల్లు: మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామంలో తాటిచెట్టు పైనుంచి పడి మృతిచెందిన గీత కార్మికుడు పాలకుర్ల పెద్దయ్యగౌడ్ దహన సంస్కారాల నిమిత్తం కల్లుగీత కార్పొరేషన్ నుంచి రూ.25 వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు సోమవారం మృతుడు భార్య మంగమ్మకు కార్పొరేషన్ నుంచి మంజూరైన చెక్కును జిల్లా కల్లుగీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బోయపల్లి సుధాకర్‌గౌడ్, బీసీ కార్పొరేషన్ జిల్లా అభివృద్ధి అధికారి రమేశ్, జూనియర్ అసిస్టెంట్ రవీందర్ అందజేశారు.

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడవచ్చు



యాచారం: సీపీఆర్‌పై వైద్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ఆమనగల్లు: మాడ్గుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇబ్రహీంపట్నం డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ ఆధ్వర్యంలో మాడ్గుల, ఇర్విన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి.. యాచారం ప్రభుత్వ వైద్యాధికారి డా. ప్రియాంక, ఎలిమినేడు ప్రభుత్వ వైద్యాధికారి డా.నాగయ్యల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఎవరికైనా గుండెపోటు వచ్చిన సమయంలో ప్రాణం కాపాడడానికి సీపీఆర్ ఎంతో కీలకమని చెప్పారు. కార్యక్రమంలో మాడ్గుల వైద్యాధికారి డా.మోహన్, ఇర్విన్ వైద్యాధికారి డా.రఘురాం, సిబ్బంది పాల్గొన్నారు.

యాచారంలో..

యాచారం: మండల పరిషత్ సామవేశ మందిరంలో యాచారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రాజ్యలక్ష్మి, ప్రియాంక, నాగయ్య, లలిత, ఉమారాణిలు సీపీఆర్‌పై ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు అవగాహన కల్పించారు. గుండెపోటుకు గురయ్యేవారిని ఆసుపత్రికి తీసుకెళ్లే లోపు సీపీఆర్ చేస్తే వారి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు.

రోడ్లను మరమ్మతు చేయించండి

మంచాల: గుంతల మయంగా మారిన గ్రామీణ ప్రాంత రోడ్లను ప్రభుత్వం వెంటనే మరమ్మతు చేయించాలని సీపీఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఎంపీడీఓ శ్రీనివాస్‌కు కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మండలంలోని ఆగాపల్లి–మంచాల, దాద్‌పల్లి–రంగాపూర్, చిత్తాపూర్–మంచాల, తిప్పాయి గూడ–తాళ్లపల్లి గూడ, చిత్తాపూర్–ఆరుట్ల, బండలేమూర్, చెన్నారెడ్డి గూడ గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా మారాయని చెప్పారు. ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు, ప్రజలు నరకం చూస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రోడ్లను బాగు చేయించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శ్యాం సుందర్, నాయకులు జంగయ్య, రాజు, స్వామి, లెనిన్, వెంకన్న, యాద య్య, దినకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధికి కృషి చేస్తా

- బీజేపీ అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్



వాటర్ ప్లాంట్‌ను పునఃప్రారంభిస్తున్న తూళ్ల

మహేశ్వరం: గిరిజన తండాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎన్డీతండా గ్రామ పంచాయతీకి అనుబంధంగా ఉన్న దయ్యాల్‌గుండు తండాల్లో మరమ్మతుకు గురైన మినరల్ వాటర్ ప్లాంట్‌ను తన సొంత ఖర్చుతో మరమ్మతు చేయించి ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. 2016లో తన తండ్రి దేవేందర్ గౌడ్ రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సమయంలో ఇక్కడ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఇంతకాలం తరువాత అది మరమ్మతుకు గురికాగా.. రిపేర్ చేయించి వినియోగంలోకి తెచ్చానని చెప్పారు. గిరిజన తండాలు, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తాను నిరంతరం పని చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ కిసాన్‌మోర్చా కార్యవర్గ సభ్యుడు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, మండల అధ్యక్షుడు మాధవచారి, మహేశ్వరం ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్, పార్టీ నాయకులు దేశ్యానాయక్, హరిలాల్, హనుమంత్ నాయక్, రఘుపతి గౌడ్, సురేష్ కృష్ణ నాయక్, వినోద్, దేవేందర్, అంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వీఓఏలతో సర్కార్ వెట్టిచాకిరీ

- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్

మహేశ్వరం: తెలంగాణ రాష్ట్రం వచ్చి 8 ఏళ్లు దాటినా.. వీఓఏల బతుకులు మారలేదని, చాలీచాలని జీతాలు ఇచ్చి వారితో ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయిస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అలువాల రవికుమార్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో వీఓఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీఓఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీఓఏలకు సెర్ప్ కేవలం రూ.3,600ల గౌరవవేతనం ఇస్తూ.. కొత్తకొత్త పనులు చేపిస్తూ.. పనిభారం పెంచుతుందని విమర్శించారు. వెంటనే వీఓఏల వేతనాలు పెంచి వారిని ఆదుకోవాలని కోరారు. రూ.10 లక్షల సాధారణ బీమాతో పాటు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారిని సీసీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ శేఖర్, పలువురు వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.



నిరవధిక సమ్మె చేస్తున్న సీఐటీయూ నాయకులు, వీఓఏలు

తండాల అభివృద్ధికి కృషి

తలకొండపల్లి: మౌలిక సదుపాయాలు, వనరులు ఏర్పాటు చేసి తండాలను అభివృద్ధి చేస్తామని జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అన్నారు. గిరిజనులు కడు దయనీయ స్థితిలో ఉన్నారని, వారి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని బల్సులపల్లితండాలో సీసీరోడ్డు నిర్మాణ పనులకు తన జెడ్పీ నిధుల నుంచి రూ.5 లక్షల ప్రొసీడింగ్ కాపీని తండావాసులకు హైదరాబాద్‌లో అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దాసు నాయక్, లక్ష్మణ్‌నాయక్, రవి నాయక్, రాథోడ్ యూత్ కోశాధికారి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోండి

ఇబ్రహీంపట్నం రూరల్: సమ్మర్ కోచింగ్ క్యాంపు 2023ను సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మే 1వ తేదీ నుంచి 31వరకు 14 సంవత్సరాల వయస్సు లోపు బాలబాలికలకు వివిధ గ్రామీణ క్రీడల్లో ఉచిత శిక్షణా శిబిరాలు నిర్వహించేందుకు అనుభవజ్ఞులు, జాతీయ స్థాయి క్రీడాకారులు, వ్యాయమ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ పోస్టుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. శిబిరం నిర్వహించే వారికి రూ.4వేల గౌరవ వేతనం, సామగ్రి ఇవ్వబడుతుందని తెలిపారు. ఆసక్తిగల వారు ఈ నెల 27 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

తుర్కయంజాల్: వార్డు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య అన్నారు. సోమవారం పురపాలక సంఘం పరిధి 22వ వార్డు కమ్మగూడ టీచర్స్ కాలనీలో సీసీరోడ్డు పనులు ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

నందు ఆర్మీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు

హుడాకాంప్లెక్స్: నందు ఆర్మీ ఫిజికల్ ట్రైనింగ్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు నిర్వహించనున్నట్లు డైరెక్టర్ నందులాల్ నాయక్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు నుంచి 15 సంవత్సరాల విద్యార్థులకు ఉదయం 6 నుంచి 7.30 వరకు వేసవి శిక్షణ శిబిరం ఉంటుందని తెలిపారు. అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్‌బాల్, ఫిట్నెస్ వెయిట్ లాస్, తైక్వాండో వంటి క్రీడల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఏప్రిల్ 24 నుంచి మే 20వ తేదీ వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 96669 94708 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

సర్వమతాల ఐక్యత కోసం కృషి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న నాయకులు

కందుకూరు: సర్వమతాల ఐక్యత కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, బడంగ్‌పేట మాజీ వైస్ చైర్మన్ నర్సింహారెడ్డి, జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ జంగారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి నేదునూరులో ఆ పార్టీ మైనార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎండీ అఫ్జల్‌బేగ్, సీనియర్ నాయకుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసం ఎంతో విశిష్టమైందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ రాఘవేందర్‌రెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాజాప్రతాప్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్‌గౌడ్, సయ్యద్ అజీజ్, సభావత్ గణేశ్‌నాయక్, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, పాండురంగారెడ్డి, బాబు, జగన్, దర్శన్, రాంరెడ్డి, సోహైల్, టిల్లు, నారాయణ, ఎండీ సల్మాన్, ఖాజా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగావైద్య శిబిరం



రోగులకు మందులు అందజేస్తున్న వైద్యులు

తలకొండపల్లి: రాంపూర్‌లో సోమవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జెడ్పీటీసీ వెంకటేశ్, హైదరాబాద్ కామినేని ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగావైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు ఈ శిబిరాలు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. కావున ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో 310 మంది రోగులను పరీక్షించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసచారి, యాదయ్య, మనోహర్, మహేశ్, సంపత్, కృష్ణారెడ్డి, నర్సింహ, జానయ్య, కుమార్, రాజెందర్‌రెడ్డి, శ్రీశైలంగౌడ్, బుచ్చిబాబు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను వినియోగించుకోవాలి



తలకొండపల్లి: కంటి పరీక్ష చేస్తున్న వైద్యులు

తలకొండపల్లి: కంటివెలుగుతో కంటి జబ్బులు మాయమవుతాయని సర్పంచ్ ధరణి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మెదక్‌పల్లిలో సర్పంచ్ వైద్యులు, స్థానిక నాయకులతో కలిసి కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమాన్ని వినియోగించుకొని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని, అనంతరం సమస్యను బట్టి అద్దాలు, మందులు ఉచితంగా పంపిణీ చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ మల్లిఖార్జున్, శివ శంకర్‌రెడ్డి, హెచ్‌సీఓ రవికుమార్, మల్లయ్య, శివ కుమార్, డీఈఓ సరిత, ఏఎన్ఎం రేవతి, శంకర్, హెచ్ఎం శ్రీనివాసులు, రైతు కో ఆర్డినేటర్ సత్యనారాయణ, చెన్నయ్య, రాజు, కార్యదర్శి రమేష్, ఆశ, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

51 మందికి కంటి పరీక్ష

ఆమనగల్లు: రాంనుంతల గ్రామంలో కొనసాగుతున్న కంటివెలుగు కార్యక్రమంలో సోమవారం వైద్యులు నరేందర్, మంజులాదేవిల ఆధ్వర్యంలో 151 మందికి కంటి పరీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సోన శ్రీనునాయక్, కోనాపూర్ ఎంపీటీసీ సరిత, నాయకులు శ్రీనునాయక్, పంతునాయక్, వైద్య సిబ్బంది తిరుపతిరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మాటతప్పిన రాష్ట్ర ప్రభుత్వం

- ఎస్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్

కడ్తాల్: ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కిందని ఎస్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో ఎస్ఎస్‌యూఐ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే ముస్లింలకు కల్పిస్తామన్నా 12 శాతం రిజర్వేషన్ నేటికీ అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రంజాన్ తోఫా అక్కర్లేదని, ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్ అమలు చేసి, ముస్లింల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. సమావేశంలో నాయకులు రాజేశ్, భానుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

- మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్

తుక్కుగూడ: క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహించాలని మహేశ్వరం మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ సర్పంచ్ ముప్పిడి నారాయణ గౌడ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన తుక్కుగూడ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) 07 సీజన్ ముగియగా.. పోటీల్లో గెలుపొందిన జట్లకు నగదు, జ్ఞాపికలు అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ బరిగెల రాకేష్‌గౌడ్ టీమ్‌కు రూ.30 వేల నగదు, జ్ఞాపిక, రెండో స్థానంలో నిలిచిన రాజస్థాన్ రాయల్స్ స్నేహ సురేష్ టీమ్‌కు రూ.20 వేల నగదు, జ్ఞాపిక, రన్నర్‌గా నిలిచిన హేమంత్‌గౌడ్‌కు చెందిన పంజాబ్ కింగ్స్ జట్టుకు రూ.10 వేల నగదు, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భవాని, కౌన్సిలర్లు రాజు, హేమలత, నాయకులు సురేష్, వెంకట్‌స్వామి, శంకరయ్య, ప్రభాకర్, హేమంత్. రాకేష్, శివారెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఒలంపియార్డ్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయురాలు

మీర్‌పేట: నగరంలో జరిగిన నేషనల్ ఒలంపియార్డ్ సీ.వీ.రామన్ టాలెంట్ టెస్ట్‌లో మీర్‌పేట గాయత్రినగర్ రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. సోమవారం జోనల్ డీన్ ప్రమీల మాట్లాడుతూ.. టెస్ట్‌లో తమ పాఠశాలలో 1వ తరగతి విద్యార్థిని భవన్యరెడ్డి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించగా, 6వ తరగతి విద్యార్థిని సహస్ర 6వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకుని చదువుతో పాటు అన్ని పోటీ పరీక్షల్లో సత్తా చాటేలా బోధన అందిస్తున్నామని చెప్పారు. అనంతరం విద్యార్థులను ఆమె అభినందించారు.